## శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం...

పెద్ద శంకరంపేట, జూలై 6, ప్రభాతవార్త : దేశానికి డాక్టర్‌శ్యాంప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు.. సోమవారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. జాతీయ ఐక్యత. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.. మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బిజెవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. పాల్గొన్నారు.


శ్యామ్‌స్రాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు


# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు...

పెద్ద శంకరంపేట, జూలై 6, ప్రభాతవార్త : తొలిఏకాదశి పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని రుక్మిణివిఠలేశ్వరస్వామి మందిరంలో ఆదివారం ఉదయం నుండేస్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వ హించారు.. వేదబ్రాహ్మణ పండితుల మంత్రో చ్చారణలతో ఉదయం నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు.. ప్రత్యేక పూజ కార్యక్రమాలు.. నిర్వహించారు.. భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..




పూజలు అందుకుంటున్న వన దుర్గామాత

## ఫలాంబరి రూపంలో వన దుర్గామాత...

### ఫలాలతో దుర్గమ్మ అలంకరణ...పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు...

పాపన్నపేట, జూలై 6, ప్రభాతవార్త : జగత్ జనని ఏడుపాయల వన దుర్గ భవాని మాతను ఆషాడ మాసం రెండవ ఆదివ్నార తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రకరకాల పండ్లతో ఫలాంబరిదేవి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా వేకువజామున నుండి ఏడుపాయలకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు దీంతో ఏడుపాయల జాతరను తలపించింది.

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను ఆషాడ మాసం రెండవ అడివారన్ని పురస్కరించుకొని రకరకాల ఫలాలతో పలాంబరిదేవి రూపంలో అలంకరించారు ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఏడుపాయకు చేరుకొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం,కుంకుమార్చనలు తలనీలాలు ,బోనాలు,సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏడుపాయల ఇంచార్జ్ ఈవో చంద్రశేఖర్ , ఆలయ సిబ్బంది రవి కుమార్, సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం రావు ,నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్, తదితరులు ఏర్పాటు చేశారు, వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో తగిన పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## జెండా పండగను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కో-ఇన్‌చార్జి : రాజు


అప్పన్నపల్లిలో ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

దుబ్బాక,జూలై 6,ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 యేండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కో-ఇన్‌చార్జి ముక్కపల్లి రాజు మాదిగ అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లిలో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించిన అనంతరం ఎమ్మార్పీఎస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి ఇస్తారు గల్లా ఎల్లం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణానికి భూమి చేసి మాట్లాడారు. ఈనెల 7న జిల్లాలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ భవిష్యత్‌లో చేపట్టే పోరాటాలకు అందరం అండగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో మాదిగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం

### -అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూర్, జూలై 1,ప్రభాతవార్త: మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, అంగన్‌వాడి భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణాలకు శ్రీకారంచుట్టారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందచేశారు.ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని, అంగన్‌వాడి కేంద్ర భవనాన్ని నాణ్యతగా నిర్మించాలని బాధ్యులకు ఎమ్మెల్యే సూచించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, నాయకులు, మాజీ సర్పంచులు దిగంబర్‌రెడ్డి, పట్లోళ్ల లోకేష్‌రెడ్డి, దీపక్‌రెడ్డి, దోవూర్ సంగన్న, దిలీప్‌రెడ్డి, న్యాయవాది సిద్దారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు మల్లన్న, పోచమ్మ దేవాలయ ఆలయ కమిటి చైర్మన్ అభిలేష్ రెడి, మతిన్, నర్సింలు,శ్యామయ్య, వెంకన్న,వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఆనంద్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, దత్తురెడ్డి పాల్గొన్నారు.

## పాండురంగ ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు

జహీరాబాద్, జులై 6,ప్రభాతవార్త: ఆషాడ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ రుక్మిణ సమేత పాండురంగ స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల కోలాహనం నెలకొంది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తొలి ఏకాదశి వేడుకలను అంగరంగ వేభవంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి వారికి వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తూ అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి మహిళలు సామూహిక భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ఆలయానికి ఆయా ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బెజుగం రాజగోపాల్, నామ రవికిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, ఉపాధ్యక్షులు పాండయ్య,బాలచందర్, మాడిశెట్టి శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారం వార్ కల్పన, మ్యాడం పద్మపాల్గొన్నారు.

రెవెన్యూ, పోలీస్ అధికారుల

# ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న ఇసుక మాఫియా

**రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా**
**ఇందిరమఇండ్లే కాదు**
**సిసి రోడ్ల అనుమతితో పక్కదారి పట్టిస్తున్న వైనం**



ఇందిరమ్మ ఇంటి అనుమతి పేరుతో ఇతర నిర్మాణాలకు ఇసుక అన్‌లోడ్ చేస్తున్న దృశ్యం

హుస్నాబాద్ రూరల్ , జూలై 6 , ప్రభాతవార్త ఇందిరమ్మ ఇండ్లే కాదు .. సిసి రోడ్ల అనుమతి పత్రాలను తీసుకుని యథేచ్ఛగా సాగుతున్న ఇసుక మాఫీయా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల్లా సాఫీగా సాగుతోంది . ఈ అక్రమ రవాణా విషయంలో చొరవ తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు వారు ఇచ్చే మామూళ్లకు ఆశపడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగాతీవ్రవిమర్శలు వినిపిస్తున్నాయి.

ఇసుకఅక్రమార్కులు అనుమతులు ఒక దగ్గర తీసుకుని మరో దగ్గర అమ్ముకుంటున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారనే ఆరోపనలు ఎక్కువగా వినిపిన్నాయి. అయితే ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల అనుమతి ఉందా లేదా అనే విషయాన్ని ప్రశ్నిస్తే వారు పోలీస్, రెవెన్యూ అధికారులకుముందుగానే ముడుపులు చెల్లించామని తమను ఎవరూ ఏం చేయలేరని బాహాటంగానే చెప్పుకుంటూ పోలీస్, రెవెన్యూ అధికారుల ప్రతిష్టకు భంగం కలిగిస్తుండగా ఇది గమనిస్తున్న పలువురు ఆ రెండు శాఖల అధికారుల ప్రమయం లేకుండా అసలు ఇసుక రవాణా చేయడం కుదరదని నిజంగానే అక్రమార్కులు అధికారులు కుమ్మక్కై ఈ దందా సాగిస్తున్నారేమో అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా విషయం అధికారులదృష్టికి వెళ్లినా అసలు పట్టించుకోకుండా ఉండటమే ప్రజలలో పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇదిలా ఉంటే అక్రమ ఇసుక రవాణా విషయంలో వార్తలు రాసే విలేకరులకు ఇసుక దందా నిర్వాహకులు ఫోన్లు చేసి బేరాలు ఆడడంతో పాటు అమ్ముడు పోని వారిని భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక రవాణా విషయంలో కఠినంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూసుకోవాలని మేదావులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా ఎక్కువగా కోహెడ మండలంలోని నార్లాపూర్, పరివేద,బస్వాపూర్,ఆరెపల్లి, కూరెల్ల, పోరెట్టిపల్లితోపాటు చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామాల నుండి యథేచ్ఛగా సాగుతున్నట్లు తెలుస్తోంది. తమ ప్రతిష్టకు దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్న ఇసుక అక్రమార్కుల తీరుతో పాటు రెవెన్యూ , పోలీస్ శాఖలలో వారికి అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నఅధికారులతీరుపై ఉన్నతాధికారులుఏ విధంగా స్పందిస్తారో వేచిచూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



కనువిప్పు కార్యక్రమంలో మాట్లాడుతున్న వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు

### గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై

## బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవొద్దు

సిద్దిపేట అర్బన్, జూలై 6,ప్రభాతవార్త : గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవొద్దని పట్టణ వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు సూచించారు. సిద్దిపేట పట్టణ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కాళ్లకుంటకాలనీలో శనివార రాత్రి పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వాసుదేవరావు పాల్గొని మాట్లాడారు. ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి ప్రభుత్వ అసుపత్రిలో ఉన్న డి అడిక్షన్ సెంటర్‌లో చికిత్స, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగు తుందన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైన సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

ద్విచక్ర వాహనం నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. సీసీ కెమెరాలు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.మూఢ నమ్మకాలు, చేతబడులు నమ్మవొద్దన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది, పోలీసు కళాబృందం సభ్యులు బాలు రాజ, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు, మంజుల,రాజమణి, వెంకటేష్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



06జీజేఎల్2: స్వామివారి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

## భక్తజన సంద్రంగా మారిన పాండురంగ ఆశ్రమం

మర్కుక్, జులై 6 (ప్రభాతవార్త): తొలిఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని పాండురంగ ఆశ్రమంలో ఆదివారం భక్తజనసంద్రంతో కిక్కిరిసిపోయింది. ఎక్కడ చూసినా భక్తజనం కనిపించారు. స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులకు గంటన్నరకు పైగా దర్శనానికి సమయం పట్టింది. ఉదయం శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠాదీశ్వరులు మాధవానంద సరస్వతి స్వామి వారు విచ్చేసి పాండురంగ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారు స్వయంగా భక్తులతో భజనలు చేయిస్తూ ఆధ్యాత్మిక మార్గంలో ఓలలాడించారు. ఉదయమే ప్రారంభమైన ఉపహారం తేనీరు సేవలు భక్తులకు నిరంతరం కొనసాగాయి. ఉదయం మెల్లగా ప్రారంభమైన భక్తజనం సాయంత్రానికి ఇసుక వేస్తే రాలనంతగా పాండురంగ ఆశ్రమం ప్రాంగణమంతా వేల సంఖ్యలో భక్తులతో నిండిపోయింది. ఓవైపు ప్రధానాలయం మీద భక్తులు పులకించి భజనలు చేస్తుండగా, సాదమంటపంపై సాంస్కృతిక కార్యక్రమాల పరంపర కొనసాగాయి. రాష్ట్ర నలుమూలలతో పాటు హైద్రాబాద్ నుంచి వచ్చిన సంగీత సాహిత్య సాంస్కృతిక కళాకారులు తమ ఆధ్యాత్మిక ప్రదర్శన ద్వారా స్వామివారికి వందనం సమర్పించుకున్నారు. పిఆర్‌టియు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. బృందాలుగా ఆశ్రమానికి విచ్చేసిన భక్తులు ఓ వైపు కోలాటలు, భజనలు, మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాల్లో మమేకమయ్యారు. రాత్రంతా జాగారం చేసి తెల్లవారుజామునే జల్లు స్నానం చేసి పాండురంగస్వామిని దర్శించుకొని అన్న పూజను తిలకించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గౌరవం ఇచ్చి..పుచ్చుకోండి...

### మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ రామాయంపేట మున్సిపాలిటీ

జూలై6,ప్రభాతవార్త: అధికారం ఎల్లప్పుడు శాశ్వతం కాదని, రాజకీయంగా ఎవరైనా గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని అంతేగాని మా నాయకురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం నాడు స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ ఎమ్మెల్యే మెప్పుకోసం కనీసం అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు.

గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హాయంలో చేపట్టిన పనులకు నేడు శంకుస్థాపనలు చేసి..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు అహర్నిశలు కృషి చేసి ప్రజలకు సేవ చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తన స్వంత మండలం రామాయపేట అభివృద్ధి కోసం చేసిన పనులు ఎప్పటికీ ప్రజలు మర్చిపోలేరు అన్నారు. గతంలో కాంగ్రెస్‌హయాంలోనే రామాయంపేట నియోజక వర్గం తొలగించారని, మంత్రి దామోదర రాజనర్సింహా ఎందుకు ఆపలేకపోయారని ప్రశ్నించారు.ఇప్పుడు రామాయంపేట నియోజవ కర్గం ఏర్పాటుకోసం ఉద్యమించడానికి తాము ఎప్పటికీ సిద్దంగా ఉన్నామని, అభివృద్ధి విషయంలో పూర్తిగా సహకరిస్తామన్నారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తమ నాయకురాలిపై గాని, తమ కార్యకర్తలపై గాని అవాకులు చెవాలకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ బాదే చంద్రం. బీఆర్‌ఎస్ యువత మండల అధ్యక్షుడు రాగి ఉమా మహేశ్వర్, నాయకులు మర్కు దత్తు సగర, చింతల రాములు, ఎస్‌కె అహ్మద్, పోచమ్మల ఐలయ్య, బసన్నపల్లి రాజు యాదవ్, భూమ మల్లేశం. దాకి శ్రీనివాస్. వగ్గు శ్రీకాంత్‌సగర, పాతూరి సిద్ధ రాములు. ు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్

## ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు


ఏకల విగ్రహానికి పూలమాలు వేస్తున్న దృశ్యం

గుమ్మడిదల జూలై6(ప్రభాతవార్త) గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ములగోవర్ధన్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డిమాట్లాడుతు ఏకలవ్యడి వంటి మహానుభావుని జయంతి నిర్వహించడం గొప్ప సంతోష్కరమని తెలిపారు. ఏకలవ్య త్యాగం, శ్రమ, శిష్య భావన అందరికీ ఆదర్శమని సమాజంలో ప్రతి ఒక్కరు ఏకలవ్యడి కి ఉన్న పట్టుదల, నిబద్ధతను అనుసరించాలి యువత తమ లక్ష్యాలను సాధించేందుకు అంకిత భావంతో ముందుకు సాగాలని సూచించారు. గుమ్మడిదల ఏకలవ్య సంఘం అధ్యక్షుడు వినోద్, సురేందర్ రెడ్డి, నరసింగరావు, భాస్కర్ గౌడ్, సత్యనారాయణ దేవేందర్ రెడ్డి,సూర్యనారాయణ, వాసుదేవరెడ్డి,ఆంజనేయులు,చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, యాదగిరి, సాయి యాదవ్, మురళి యాదవ్,వాసు యాదవ్, ఉపేందర్ రెడ్డి, భాను యాదవ్, ఏకలవ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటాప్:వాణి నగర్ లో ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్,మాజీ చైర్మన్,మాజీ వైస్ చైర్మన్

## ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం



అమీన్ పూర్,జూలై 6 ప్రభాతవార్త :ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన రజత కవచ అలంకరణ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పరిధిలో గల హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కృష్ణ,తలారి రాములు, ు

## మాయికోడ్‌లో గడప గడపకు భగవద్గీత

మనూర్,జూలై 6,ప్రభాతవార్త: మండల పరిధిలోని మాయికోడ్ గ్రామంలో ఆదివారం శివశక్తి ఆధ్వర్యంలో రాజ్‌కుమార్ సహకారంతో గ్రామంలోని గడప గడపకు భగవద్గీత పుస్తకాన్ని పంపిణి చేశారు. ప్రతి ఒక్కరు భగవద్గీను చదువుకుంటే జీవతం సుఖసంతోషాలతో గడవడం తధ్యమని శివశక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజి శ్రీనివాస్, రాజ్‌పాటిల్, రాజ్‌కుమార్, అఖిల్, నర్సింహ, సాయిలు పేర్కొన్నారు. గోపాల్, ప్రమోద్ రెడ్డి, రవి గౌడ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులు



జహీరాబాద్, జులై 6, ప్రభాతవార్త: ఉప ప్రధాన మంత్రి, స్వర్గీయ బాబుజగ్జీవన్‌రామన వర్ధంతిని పురష్కరించుకుని ఆదివారం పట్టణ శివారులోని పస్తాపూర్ గ్రామంలోని విగ్రహానికి నాయకులు నివాళులు అర్పించారు. ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, నాయకులు శివకుమార్, యం జైపాల్, శికారి గోపాల్, చెంగల్ జైపాల్, గఫార్, పవన్ కుమార్, దిలీప్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు..

గుమ్మడిదల జూలై6(ప్రభాతవార్త)గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్మరణ సభ నిర్వహించారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..“బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత్త అని అన్నారు. వెనుకబడిన వర్గాల హక్కుల సాధనలో ఆయన పాత్ర అపూర్వమైందని తెలిపారు.. అందరూ కలిసి ముందుకు సాగితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసు దేవ రెడ్డి, చంద్రారెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,జైపాల్ రెడ్డి, సాయి యాదవ్, మురళి యాదవ్,ఉపేందర్ రెడ్డి,వాసు యాదవ్, అరవింద్ రెడ్డి, దోమడుగు రమేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన గానుగపాటి సూర్యనారాయణ శర్మ

## కేంద్రమంత్రిని కలిసిన సూర్యనారాయణశర్మ

**చిక్కడపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గానుగపాటి సూర్యనారాయణ శర్మ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి నాయకులకు సూచించారు. అదే విధంగా జిహెచ్‌ఎంసికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూడా పార్టీ సత్తాచాటే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో బిజెపి నూతన అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు నాయకత్వంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

## అక్షరంలో, ఆచరణలో ఆజానుభావుడు రావూరి భరద్వాజ



రావూరి స్మారక పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త:** అక్షరంలో, ఆచరణలో ఆజానుభావుడు రావూరి భరద్వాజ అని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. రావూరి వారి సాహిత్య జీవితం నుండి నేటి తరం రచయితలు నేర్చు కోవలసినవి చాలా ఉన్నాయన్నారు. శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుడిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బండి నారాయణస్వామికి జ్ఞానపీఠ పురస్కార స్వీకర్త డాక్టర్ రావూరి భరద్వాజ స్మారక సాహితీ పురస్కారం, కన్నెగంటి అనసూయకు రావూరి కాంతమ్మ స్మారక సాహితీ సేవా పురస్కారాల ప్రదానోత్సవ సభ తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య అధ్యక్షతన జరిగింది. పురస్కారాలను ప్రదానం చేసిన అనంతరం వంశీ రామరాజు మాట్లాడుతూ పట్టుదలతో, స్వయం కృషితో, విస్తృత అధ్యయనంతో బడి చదువుల జ్ఞానం కంటే చాలా ఎక్కువ పరిజ్ఞానాన్ని సంపాదించ వచ్చు అని రావూరి రుజువు చేశారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రావూరి భరద్వాజ, రావూరి కాంతమ్మ ట్రస్ట్ రావూరి వెంకటకోటేశ్వరరావు, టీవీ యాంకర్ జీఎస్‌కె.మాధురి, కవి, రచయిత పెద్దూరి వెంకటదాసు, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి.వి.రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## బోనాలు ఘనంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే



నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

**అడ్డగుట్ట, జూలై 6ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతిని చాటిచెప్పే బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం మోండా డివిజన్ అదయ్య నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీకాంత్ తలసానికి శాలువకప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, తలసాని ధర్మేందర్ యాదవ్, తలసాని స్కైలాబ్‌యాదవ్, నాగులు, రాములు, జయరాజ్, మహేందర్ యాదవ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## హైడ్రా కూల్చివేతపై నిరసన

**నిజాంపేట్, జూలై 6, ప్రభాతవార్త :** బాచుపల్లిలోని ఏపిఆర్ ప్రణవ్ అంటీలియా గేటెడ్ కమ్యూనిటీ సరిహద్దు గోడను జూన్ 24 వేకువ జామున హైడ్రా అధికారులు అక్రమంగా కూల్చివేసిన ఘటనపై నివాసితుల సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కూల్చివేతలపై ఏపిఆర్ ప్రణవ్ ఆంటిలియా ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 650 కుటుంబాలు నివసించే ఈ కమ్యూనిటీలో హెచ్‌ఎండీఏ ఆమోదించిన ప్లాన్ ప్రకారం నిర్మితమైన సరిహద్దు గోడను ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేశారని తెలిపారు. హైడ్రా ఈ చర్యకు సంబంధించిన ఎలాంటి నోటీసు జారీ చేయకపోవడమే కాక, మునుపే పంపిన వినతిపత్రాలకు స్పందించకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. 46 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కమ్యూనిటీలో 650కి పైగా విల్లాలు, 60 ఆడుగుల ప్రధాన రహదారి, అన్ని సౌకర్యాలతో కూడిన అంతర్గత మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. సక్రమంగా అన్ని రుసుములు చెల్లించి, కమ్యూనిటీని పూర్తి ప్రభుత్వ ఆమోదంతో చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా అనుసరించి అభివృద్ధి చేశారని తెలిపారు. నెలకు రూ.35 లక్షలు కంటే ఎక్కువగా ఖర్చుతో కమ్యూనిటీ ఈ సేవలను నిర్వహిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.40 కోట్లకు పైగా ఖర్చు చేయడమేకాకుండా రూ.10 కోట్ల ఆస్తిపన్ను చెల్లించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి నోటీసు లేకుండా కూల్చివేయడంపై హైడ్రా వివరణ ఇవ్వాల్సిందిగా అంటిలియా నివాసితులు సంక్షేమ సంఘం తరపున అధ్యక్షుడు మహేష్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆంటిలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్‌రెడ్డి గండికోట, ప్రధానకార్యదర్శి నాగేశ్వరరావు దుర్భాకుల, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు వలివేటి, కోశాధికారి శ్రీనివాసరెడ్డి బెల్లపుకొండ, జాయింట్ సెక్రటరీ భార్గవి రెడ్డి సొదరి, ఇతర అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**గన్‌ఫౌండ్రి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** పరిపాలన దురంధరుడు, ఆధునిక హిందుత్వ, హిందు జాతీయవాదాన్ని విశ్వసించిన గొప్పనాయకుడు శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ అని బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, వ నాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్ అన్నారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరి ంచుకుని శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమర్‌సింగ్, హరికాకా, మహేందర్, తివారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



శ్యామ్‌ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ఏకలవ్యుడి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్సీ కవిత

**ముషీరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన ఏకలవ్యుడి భవన నిర్మాణాన్ని ఇప్పటివరకు పూర్తి చేయక పోవటం దారుణమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఏకలవ్యుడి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఆదివారం ఎకలవ్యుడి జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఉన్న కొమరం భీం విగ్రహం వద్ద ఏకలవ్యుడి చిత్రపటానికి ఎమ్మెల్సీ కవిత నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 500 కోట్లతో ఎరుకల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధికోసం ఎరుకల సాధికారత పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారని, ఆ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. శాసన మండలిలో ఈ అంశాన్ని లేవనెత్తానని, అయినా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. 50వేల ఎరుకల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఈ పథకాన్ని మరింత మెరుగుపరిచి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఎరుకల సామాజిక వర్గ రాజకీయ అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎరుకల సామాజిక వర్గానికి సముచిత అవకాశాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఎరుకల సామాజిక వార్గనికి చెందిన కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే అప్పటి గవర్నర్ అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాలపై అణచివేత ఎలా ఉందో చెప్పటానికి ఏకలవ్యుని జీవితమే ఒక ఉదాహరణ అన్నారు. సమాజానికి మంచి మార్గం చూపించే ప్రయత్నం చేసి, ఆయన ఆరాధ్య దైవమయ్యారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఏకలవ్యుని విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయించుకునే ప్రయత్నం చేద్దామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు రూప్‌సింగ్, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం అధ్యక్షులు లోకిని రాజు, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఏకలవ్యుడి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత



ప్రశాంత్‌నగర్‌లోని ఆశ్రమంలో కొలువుతీరిన కుసుమ హరనాథ, కుసుమ కుమారిలు(ఇన్‌సెట్‌లో కుసుమ హరినాథ్)

## వైభవంగా కుసుమ హరనాథ జయంతి వేడుకలు

**హైదరాబాద్, జూలై 6 ప్రభాతవార్త :** శ్రీకుసుమ హరనాథ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నల్లకుంట, ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమంలో 'కుసుమ హరనాథుల నామస్మరణలతో మారు మోగాయి. హరనాథ మహాప్రభు 160వ జయంతి వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమం ప్రారంభం కాగా కుసుమ హరనాథులకు అర్ధ ఏకాహం పూజలు నిర్వహించారు. ఉదయం 5గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరవధికంగా 'జయ హరనాథ జయ..కుసుమ కుమారి జయ' నామస్మరణ సంకీర్తనం భజనలు విశేషంగా ఆకట్టుకుంది. భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ప్రసాద వితరణ, సాయంత్రం మంగళహారతితో జయంతి వేడుకలు ముగిసాయి. వేడుకల్లో శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమః పాలక మండలి అధ్యక్షులు గుబ్బా నాగేంద్ర, జి.వి.హరీష్ గౌడ్, ఉపాధ్యక్షులు బండ సత్యనారాయణ. కేవీ.రమణారావు, ప్రధాన కార్యదర్శి జోగ రాములు, కోశాధికారి బొడ్ల సోమలింగం, సంయుక్త కార్యదర్శులు బొడ్ల హరినాథ్ బాబు, అప్పన్న కృష్ణమూర్తి, వై.కొండయ్య, వై.ఇందిర, డి.శశిరేఖ, సభ్యులు గుబ్బ కిరణ్, సముద్రాల రవి, ఎస్.మాధురి, వై.హరికృష్ణ, సలహాదారులు కొండూరి సాయిబాబా, టి.వి.జనార్దన్ రావు, ఏవీ రమణలు పాల్గొని వేడుకలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకొన్నారు. అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలతో ఇష్టదైవాన్ని మనసారా స్మరించుకున్నారు. ఏడాదంతా చల్లగా ఉండాలని, కుటుంబమంతా ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో విలసిల్లాలని వేడుకున్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు జరుపుతాం

### మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి



కమిటీ సభ్యులను ఎంపిక చేసిన గ్రామ పెద్దలు

**నార్సింగి, జూలై 6 ప్రభాతవార్త:** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుతామని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హైదర్షాకోట్‌లోని దేవాలయంలో మాజీ సర్పంచ్ కడారి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎట్టయ్య ముదిరాజ్, పుర ప్రముఖులు నర్సిహ్మారెడ్డి, యాదిరెడ్డి, రాజిరెడ్డి, నర్సింగ్‌రావ్ ముదిరాజ్, టింకురెడ్డి, సంతోష్ ముదిరాజ్, కుమార్‌యాదవ్ కలిసి నూతన బోనాల కమిటీని ఎంపిక చేశారు. నూతన కమిటీ చైర్మన్‌గా చింతల వెంకటేష్ ముదిరాజ్, వైస్ ఛైర్మన్‌గా కడారి రవికాంత్‌రెడ్డి, చేవెళ్ల నవీన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పూర్ణం నర్సింగరావ్, సంయుక్త కార్యదర్శిగా చింతల నర్సిహ్మా, కోశాధికారిగా సింగీతం దశరత్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పుర ప్రముఖులు, బోనాల కమిటీ సభ్యులతో కలిసి హైదర్షాకోట్‌లోని అన్ని అమ్మవార్ల దేవాలయాల వద్ద చదును చేయడం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. హైదర్షాకోట్ గ్రామంలోని ప్రజలంతా ఉత్సవ కమిటీ సూచనలు పాటిస్తూ, బోనాల వేడుకలు భక్తి, శ్రద్ధల మధ్య కన్నుల పండువగా జరిగేందుకు సహకరించాలని మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

**కమిటీలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వలేదు : కట్ట విష్ణు**

హైదర్షాకోట్‌లోని బోనాల కమిటీలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ దళిత నేత కట్ట విష్ణు ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు హిందువులమేనని, ప్రతీఏటా భక్తి, శ్రద్ధల మధ్య అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తామని, నూతన కమిటీలో మాకు అవకాశం కల్పించకపోవడం అవమానించడమే అవుతుందన్నారు. ఎన్నికల సమయంలో మీ గెలుపు కోసం దళితుల ఓట్లు కావాలి కానీ, ఉత్సవాల సమయంలో మాకు ప్రాధాన్యతనివ్వరా? అని విష్ణు ప్రశ్నించారు. గ్రామ పెద్దలు మా న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి, దళితులకు బోనాల కమిటీలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## మానసాదేవి మందిరంలో ఆషాఢ గోరింటాకు మహోత్సవం

**సరూర్‌నగర్, జూలై 6 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ గాయత్రీనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలోనున్న మానస దేవి, గాయత్రీదేవి మందిరంలో అమ్మవారికి గోరింటాకు మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యురాలు రజని రాజ్‌పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా అమ్మవారి మందిరం ముందు మహిళలు గోరింటాకును రోట్లో వేసి సామూహికంగా నూరి అమ్మవారికి సమర్పించారు. అనంతరం గోరింటాకును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



బోయిన్‌పల్లి మొహర్రం వేడుకల్లో పాల్గొన్న జంపనప్రతాప్ తదితరులు

## ఘనంగా మొహర్రం వేడుకలు

**కంటోన్మెంట్, జూలై 6 ప్రభాతవార్త:** మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లిలోని దర్గా హజ్రత్‌వద్ద నిర్వహించిన మొహర్రం వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం (పీర్లపండగ) హిందూ, ముస్లిం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా మిల్క్‌షర్బత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నేతలు చోటూ, షకీబ్, హుస్సేన్, సులేమాన్, ముక్తర్ పాల్గొన్నారు.

**బాలంరాయి అంబేద్కర్‌నగర్‌లో...**



అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నేత రాజేశ్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్, జూలై 6 ప్రభాతవార్త:** మొహర్రం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది కంటోన్మెంట్ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రాజేశ్ యాదవ్ తెలిపారు. మొహర్రం వేడుకలను పురస్కరించుకొని 3వ వార్డు బాలంరాయి అంబేద్కర్ నగర్‌లలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మిల్క్‌షర్బత్, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ముస్లిం నేతలు, అజ్గర్, ఎండి.అస్లాం, రఫిక్, శంకర్, బాల్‌రాజ్, ప్రశాంత్, గోపి, శ్రీను, చందప్ప, ఇస్మయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి దుర్ఘటన మృతులకు రూ. కోటి పరిహారం చెల్లించాలి

### బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్

**చిక్కడపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీ లో జరిగిన దుర్ఘటన లో మృతి చెందిన కుటుంబాలకు యాజమాన్యం మృతులకు కోటి, గాయపడిన వారికి యాభై లక్షలు చెల్లించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలో బిఎల్‌పి కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి యాభై లక్షలు చెల్లించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ కార్పోరేట్ కంపెనీలకు ఎర్రతీవాచి పర్చడమేకాదు కార్పోరేట్ కంపెనీలు కార్మిక చట్టాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారో లేదో పరిశీలించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.

## జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**యూసుఫ్‌గూడ, జూలై 6, ప్రభాతవార్త :** అట్టడుగు స్థాయి నుంచి దేశ అత్యున్నతి స్థాయికి ఎదిగిన బాబు జగ్జీవన్‌రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని ఎర్రగడ్డ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు సంజీవ అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా ఎర్రగడ్డలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.నరసింగ్‌రావు, బాలు, రఘు, దస్తగిరి, నర్సింగ్, దారా సింగ్, ప్రభాకర్, రవి, శివ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న సంజీవ, తదితరులు

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలి : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే గోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో మోకాళ్ళ నొప్పులు, వెరికోసిస్ పై ఆరోగ్య అవగాహన సదస్సు క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి.నిరంజన్‌రెడ్డి, మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రివియా వాస్కులర్ ఇన్స్టిట్యూట్ సహకారంతో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ముఠాగోపాల్ మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహంతోపాటు అధికంగా మోకాళ్లు, వెన్ను నొప్పి, వెరికోస్ వెయిన్స్ సమస్య అధికమైందన్నారు. సమస్యలకు అధునాతన వైద్యం అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని అన్నారు. రివియా వాస్కులర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్లు డాక్టర్ అర్జున్ రెడ్డి, డాక్టర్ కార్తీక్ మిక్కినేనిలు మాట్లాడుతూ నేడు వయసుతో సంబంధం లేకుండా మోకాళ్ళు, వెన్ను నొప్పుల సమస్యలు అధికమయ్యాయని, ఇందుకు నివారణకు అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు, శస్త్ర చికిత్సలు లేకుండానే వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రొస్టేట్‌కు, గర్భాశయ శస్త్రచికిత్స లేకుండా వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

వెరికోస్ వెయిన్స్ బాధపడే వారి సంఖ్య అధికమైందని, వీరికి కూడా మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చింది అన్నారు. క్లబ్ పూర్వ అధ్యక్షులు శైలజామోహన్, మన్నె దామోదర్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఆర్.వివేక్, పూర్వ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు నాగభూషణం, హౌస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్ రావు, బిఆర్‌ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, మీడియా ఇంచార్జ్ ముచ్చుకుర్తి ప్రభాకర్, సత్యనారాయణ, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్

## జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

**అడ్డగుట్ట, జూలై 6 ప్రభాతవార్త:** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు అమోఘమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్‌లు తెలిపారు. జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లి చిన్నతోకట్టలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారామ్, క్రాంతి, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లి మార్కెట్‌లో...**

**కంటోన్మెంట్, జూలై 6 ప్రభాతవార్త:** భాతర ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లి మార్కెట్‌లో నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆనంద్ బాబు గౌడ్, వైస్ ఛైర్మన్ డి.బి.దేవేందర్‌లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ, అజిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**బల్కంపేటలో...**



అంబేద్కర్, బాబుజగ్జవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న నేతలు

**సంజీవరెడ్డినగర్, జూలై 6 ప్రభాతవార్త:** అమీర్‌పేట డివిజన్‌లోని బల్కంపేటలోగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ డివిన్ అధ్యక్షుడు ఎం. హన్మంతరావ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పి.అశోక్ యాదవ్, దాడి ప్రవీణ్‌రెడ్డి, వనం శ్రీనివాస్, పోతురాజు కుమార్, సి.సత్య నారాయణ, నిరంజన్, రమేశ్, రనదీర్‌గౌడ్, రాహుల్, రవిగౌడ్ తదితరులు పాల్గొనా న్నరు.

**అరుంధతి నగర్ బస్తీలో...**

**చిక్కడపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతి నగర్ బస్తిలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కార్పొరేటర్ ఎ.పావనీవినయకుమార్, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ పూసరాజు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ వినయ్‌కుమార్ హాజరై ఆ మహనీయుడి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, వివిస్టీ రాజు, పి..నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, శివ కుమార్ శ్రీనివాస్, ప్రకాష్ యాదవ్, ఆనంద్ రావు, దళిత మోర్చ నాయకులు సత్యేంధర్, నర్సింహ, సాయి కుమార్, చంద్ర యాదగిరి, రాజేందర్, సుక్క యాదగిరి, జి డి.రాజు, రహమత్ ఆలి, సంధ్యా రాణి, పూర్ణ, సంయుక్త రాణి, లావణ్య, లక్ష్మి మరియు బస్తి వాసులు మెరుగు శ్రీనివాస్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**కంటోన్మెంట్, జూలై 6 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాండురంగ విఠలేశ్వర వెంకటాద్రి స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో జరిగిన వేడుకలకు వేలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడింది. ఈ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్, ముప్పిడి మధుకర్, తేలుకుంట సతీష్ గుప్త, వరలక్ష్మి యాదవ్, బిజెపి నేత కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను అలయ చైర్మన్ అల్లాడి గౌరి శంకర్, ఈఓ సత్య నారాయణలు దగ్గర ఉండి ప్రత్యేక పూజలు చేయించి శాలువకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, నందికంటిరవి, కీర్తి వీరేశ్, కె.శ్రీను, పరమేశ్వరీ, ఎక్స్ అఫిసియో మెంబర్ రాజ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**జీడిమెట్ల, జూలై 6, ప్రభాతవార్త :** సిఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు ఆపదకాలంలో భరోసా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీశ్రీ చిత్తరమ్మ దేవస్థానం ఆవరణలో కుల్కర్ని స్వరూపకు రూ.1,40,000, గొడుగు రాజుకు రూ.60,000, తన్గల్లీ కృప రాజుకు రూ.60,000 చెక్కులు పంపిణి చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలనుకలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందాడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, మాజీ కౌన్సిలర్ రంగారావు, మోటి శ్రీనివాస్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇనాక్ సాహిత్య దృక్పథం బడుగు వర్గాల శ్రేయస్సు

### -సిబిఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ

**చిక్కడపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** ఇనాక్ సాహిత్య దృక్పథం బడుగు వర్గాల శ్రేయస్సు మాత్రమే కానీ దళిత వాదం ముద్ర కాదని సి బి ఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగ మారుతి శర్మ అన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ నిర్వహణ లో జరుగుతున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తహం లో భాగంగా కళా సుబ్బారావు కళా వేదిక పై సామాజిక దా ర్శనీకులు పరిశోధకులు ఆచార్య కాత్యాయని విద్మహే రచించిన కొలకలూరి ఇనాక్ సాహితీ దృక్పథం గ్రంథ ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ నాగమారుతి శర్మ గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సాహిత్యాన్ని సామాజిక శ్రేయస్సు కోసం ఉపయోగించే వారు ఋషి తుల్యులు అని ఇనాక్ అట్టి వారు అని ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు కాసిం మాట్లాడుతూ కాత్యాయని తన గ్రంథంలో ఇనాక్ సాహిత్య వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు అని వివ రించారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై వంశీ రామరాజు సాహితీ వేత్త త్రివేణి తదితరులు పాల్గొన్నారు అనంతరం సీతా రత్నం శిష్య బృందం గాన గోష్టి జరిగింది.



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ నాగమారుతి శర్మ

## ఘనంగా మొహర్రం వేడుకలు



ఖమ్మంపల్లిలోపీర్లనుఊరేగిస్తున్న భక్తులు

**మునిపల్లి, జూలై 6(ప్రభాతవార్త):** మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో మొహర్రం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఆయా నరగామాలలోపీర్లను ఊరేగించిఉత్సవాలను జరుపుకోగా కులమతా లకతీతంగా అందరు పాల్గోని పూజించారు. ఖమ్మంపల్లి, అల్లాపూర్‌లలో పెద్ద ఎత్తున ఉత్సవాలను జరుపుకున్నారు .కంకోల్,లింగంపల్లి, మేళాసంగెం ,మగ్దూంపల్లి, మునిపల్లి, తాటిపల్లి, అంతారం, పెద్దచెల్మడ, తెక్కడపల్లి,మల్లికార్జునపల్లి,హైద్లాపూర్,బుస్సా రెడ్డిపల్లి,బోడపల్లి,చి న్నచెల్మెడ తదితర గ్రామాలలో పీర్ల పండుగను కుల మతాలకతీతంగా జరుపుకున్నారు. మసీదులలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లను ఆయాగ్రామాలలో భక్తులుపూలు,దట్టీలు సమర్పించారు .హిందువులు, ముస్లింలుకలసికట్టుగా పీర్ల ఎదుట దుప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలాయ్ బలాయ్ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.ఆయా గ్రామాలలో భక్తులతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గోన్నారు.

**కొండాలపూర్‌లో..**



కొండాపూర్‌లో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

**కొండాపూర్, జూలై 6(ప్రభాతవార్త:**మండలంలో ఆయా గ్రామాలలో ఆదివారం ఘనంగా మొహరం వేడుకలు జరుపుకున్నారు ఇమామ్ హుస్సేన్ బలిదానం జ్ఞాపకార్థం మొహరం పండగను మండలకేంద్రమైన కొండాపూర్ తో పాటు అనంత సాగర్, మారేపల్లి, గొల్లపల్లి, తోగర్ పల్లి, సైదాపూర్, మల్లేపల్లి, హరిదాస్ పూర్,గంగారం, మ్నా దాపూర్, మల్కాపూర్, అలియాబాద్, గ్రామాల్లో ప్రజలు పీర్లకు దట్టీలు, పూలదండలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. పీర్ల మసీదుల నుండి గ్రామాల్లోని పలు కాలనీల మీదుగా ఊరేగింపుగా పీర్ల ను గ్రామాల్లోని సెంటర్ ల వద్దకు తీసుకు వచ్చారు.అలయ్ భలయ్ ఆడుతూ తమ ఐక్యమత్యాన్ని చాటి చెప్పారు.కొంతమంది గ్రామాల్లో ప్రజలకు బెల్లం పానీయాలను దానం చేశారు.

## ఆకట్టుకున్న పీర్ల ఊరేగింపు

**పుల్‌కల్, జులై 6, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మొహరం పండగను కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ప్రతిష్టించుకున్న పీర్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని గ్రామాల్లోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గ్రామాలు ఆలయ్ బలయ్ ఆటలతో అలరారాయి. గ్రామాల శివారులో పీర్లకు మరో మారు పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమర్జనం చేశారు

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

**సదాశివపేట,జులై 6(ప్రభాతవార్త):**

భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణ కై ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా నాయకులు నీలం మల్లేశంకార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు ఏర్పడిందని అన్నారు.కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగులేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చారని, 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు.సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ,చివరికి కార్మిక సంఘాలను సైతం రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు.యాజమాన్యాలతో బేరసారాలు ఆడే హక్కును తొలగించి భారత్ న్యాయ సంహితచట్టం ద్వారా నాన్ బేయిలబుల్ కేసులుగా మార్చడం,పని స్థలాల వద్ద గేటు మీటింగులు, కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతున్నారన్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటెట్ విభాగంగా మార్చడంకార్మికులకు వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించారన్నారు. కార్మికులకు సమ్మె చేయలేని పరిస్థితులను కల్పించి నాలుగు లేబర్‌కోడ్‌ల ద్వారా కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారనిఅన్నారు. కార్మిక చట్టాలను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని, జూలై 9న జరిగే దేశ వ్యాప్త ,సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ ప్రసాద్ మోహన్ చారి పాల్గొన్నారు.

## గతుకుల రోడ్డుకు మరమ్మత్తు పనులు



**నాగల్‌గిద్ద, జులై 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పూసల్‌పాడ్ గ్రామ శివారులో గతుకుల మయంగా మారి ప్రయానానికి అనుకూలంగా లేని రోడ్డుకు ఆర్‌అండ్‌బి అధికారులు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. పూసల్‌పాడ్ శివారు నుంచి మోర్గి చౌరస్తా వరు రోడ్డుకు మరమ్మత్తు పనులు కొనసాగేలా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తన వంతు కృషి చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలలో ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డుకు మరమ్మత్తు పనులకు శ్రీకారంచుట్టరు.రోడ్డుమరమ్మత్తు పనులు కొనసాగు తుండటంతో వాహన చోదకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా తొలిఏకాదశి వేడుకలు

**నాగల్‌గిద్ద,జులై6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం తొలి ఏకాదశి వేడుకలనుభక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

రుక్మిణపాండురంగడి ఆలయాల్లో ఉదయం అభిషేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని కరస్‌గుత్తి గ్రామంలో చిన్నారులు శ్రేయస్ (5), అదిరాజ్(2)లు రుక్మిణి పాండురంగ వేషాధారణ చూపరు లకు ఆకట్టు కున్నారు. ఈ సందర్భంగా భక్తులు వారికార్ భజనలు నిర్వహించారు.



పూజలు అందుకుంటున్న రుక్మిణి పాండురంగ స్వామి

## మహంకాళి ఆలయ వ్యవహారంపై విచారణకు ఆదేశం

**వార్త ప్రభావం...**

**రామాయంపేట, జులై6, ప్రభాతవార్త**

:రామాయంపేట పట్టణంలోని మహంకాళి దేవాలయంలో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై దేవదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు.

ఆలయ ఎఫ్.టి. చైర్మన్ సరపు పాండురంగ చారిపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో సమగ్ర విచారణకు ఆదేశించారు.

శనివారంనాడు వార్త తెలుగు జాతీయ దినపత్రికలో మహంకాళి ఆలయం లో అవినీతి ఆరోపణలు... దుకాణాల షెడ్యూల్ కు డబ్బుల వసూళ్ళు ? ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా దత్తపుత్రుడుకి ఉద్యోగం.? అనే శీర్షికలతో ప్రచురితమైన కథనం ఈ వ్యవహారంపై చర్చను మరింత పెంచింది.

"వార్త" పత్రికలో వచ్చిన కథనంపై స్పందించిన ఉన్నతాధికారులు, మహంకాళి దేవాలయం ఈవో రవికుమార్‌కు ఫోన్ చేసి, దేవాలయంలో అసలు ఏం జరుగుతోంది, ఎఫ్.టి. చైర్మన్‌పై వచ్చిన ఆరోపణల గురించి ఆరా తీశారు. ఈ విషయంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఈవోను ఆదేశించినట్లు తెలిసింది.

**ఈఓ రవికుమార్ వివరణ...**:ఈ విషయమై ప్రభాతవార్త విలేకరి ఆలయ ఈవో రవికుమార్ ను వివరణ కోరగా దేవాలయానికి సంబంధించి వచ్చిన కథనంపై అధికారులు తనకు ఫోన్ చేసిన మాట వాస్తవమేనని తెలిపారు.

ఎఫ్.టి. చైర్మన్ పాండురంగ చారిపై వచ్చిన అవినీతి ఆరోపణల విషయంలో తాను పూర్తి విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని వివరించారు. తాను ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎలాంటి అవినీతి జరగలేదని, అయితే తాను రాకముందు ఏమి జరిగిందో తనకు తెలియదనిఆయనసమాధానమిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరగనున్న ఈ విచారణలో ఎలాంటి నిజాలు బయటపడతాయో వేచి చూడాలి.

**తదుపరి చర్యలపై ఉత్కంఠ....:**

ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈవో రవికుమార్ తక్షణమే విచారణప్రక్రియను ప్రారంభించ నున్నారు. ఆలయ రికార్డులు, నిధుల వినియోగం, తనదత్తపుత్రుడికి ఉద్యోగం, దుకాణ సముదాయాల రీ అగ్రిమెంట్‌లో అవకతవకలు, జరిగిన కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది. ఈ విచారణలో పాండురంగ చారిపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభిస్తాయి,...? నివేదికలో ఏయే అంశాలు వెలుగుచూస్తాయి...? అనేది ఆసక్తికరంగా మారింది.

నివేదిక సమర్పించిన తర్వాత, దేవదాయ ధర్మాదాయ శాఖ తదుపరి చర్యలను ప్రకటించే అవకాశం ఉంది. మహంకాళి దేవాలయంలో పారదర్శక పాలనను ఆశించే భక్తులు, ప్రజలు ఈ విచారణ ఫలితాలకోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన ఖమ్మంపల్లి విద్యార్థినులు

**మునిపల్లి, జూలై 6:**మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖమ్మం పల్లి నుండిబాసరట్రిపుల్‌ఐటికి నలుగురు విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. సంజన,శ్రావణి, ఊమేహనిబేగం,సాధనలు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డితెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు

## అంతర్గాంలో ఘనంగా తొలి ఏకాదశి

సిర్గాపూర్,జులై 6,ప్రభాతవార్త: మండల పరిధిలోని అంతర్గాం గ్రామంలోని శ్రీ గజేంద్ర ఆశ్రమంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకన్నారు. ఆశ్రమలోని ఆలయంలో రుక్మిణ సమేత పాండురంగ స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్కారి సాంప్రదాయాలతో భజనలు, ,కీర్తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భజన మండలి భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించ్రారు.

## ప్రొఫెసర్ రాజరత్నంకు ఘనంగా సన్మానం




ప్రొఫెసర్ ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు,క్రైస్తవ సంఘస్తులు

కొండాపూర్: మండలం చర్ల గోపులారం గ్రామంలో ఆదివారం డాక్టర్ ప్రొఫెసర్ నెహెమ్యా రాజరత్నం గార్లకు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఆయన హైదరాబాద్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేసి జూన్ 30న పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా చెర్లగోపులారం గ్రామంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డి. ప్రేమనందం మాట్లాడుతూ హైదరాబాద్ యూనివర్సిటీలో ప్రొఫెసర్గా సేవలందించి పనిచేసే రిటైర్మెంట్ అయినటువంటి డాక్టర్ ప్రొఫెసర్ నెహెమ్యా రాజరత్నం యూనివర్సిటీలో మరియు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని క్రైస్తవ సంఘస్తులకు ఆయన చేసిన సేవా కార్యక్రమాల్ని గుర్తు చేస్తూడాక్టర్ ప్రొఫెసర్ నెహ్యెమ్యా రాజరత్నం మాట్లాడుతూ చర్ల గోపులారం గ్రామస్తులు నాకు సత్కరించి సన్మానించినందుకు వారికి నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. చర్ల గోపులారం సంఘస్తులు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలతో శాలువాలతో సత్కరించి సన్మానించినారు.ఈ కార్య క్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఎం బిక్షపతి ,నగేష్ ముదిరాజ్,క్రైస్తవ కుటుంబాలు సంఘస్తులు మన్న బాబు , రూప , స్వామి దాస్, పి ప్రభాకర్ యువకులు మహిళలు క్రైస్తవులు పాల్గొన్నారు.

## దత్తగిరి ఆశ్రమంలో తొలి ఏకాదశి వేడుకలు

**-నారాయణ హోమం-5 బ్రహ్మ కమలాలతో పూజలు**

**-చాఉర్మాస దీక్ష ప్రారంభం**



**రఘురానంగం, జులై 6,** ప్రభాతవార్త: మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో ఆదివారం తొలిఏకాదశి వేడుకలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపు కున్నారు. ఉదయం ఆశ్రమంలో స్వామి వారికి సుప్రబాత సేవ, గోపూజ, గణపతి పూజ, వైదిక విద్యార్థులు వేద మంత్రాలు ఉచ్చరిస్తుండగా యజ్ఞశాల ప్రవేశం చేశారు. నారాయణ హోమంను పురోహితులు నారాయణ ప్రారంభించారు. 12 గంటలకు నారాయణ హోమం పూర్ణాహుతి నిర్వహించారు. ఆశ్రమంలో వికసించిన 5 బ్రహ్మకమలాలను స్వామి వారికి సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించి మమామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ చతుర్మాస దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయమాత, వైరాగ్య శిఖామని 1008 అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), నందని శ్రీ గిరిమాత, వైదక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.




## పనిగంటలు తగ్గించాలని సిఐటియు నిరసన ర్యాలీ

*జహీరాబాద్, జులై6, ప్రభాతవార్త:* పని గంటలను10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రామిక భవన్ నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి జీఓ 282 కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెబుకుంటూ కార్మికులను రోడ్డు చేయడం ఏమిటని ప్రశ్నించారు. 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడినట్లవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు టైమ్‌ను గంట నుంచి అర గంటకు తగ్గించడం దూర్మర్గమని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా తెచ్చిన 282 జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటియు అనుబంధ వివిధ యూనియన్ల ప్రధాన కార్యదర్శులు,నాయకులు కనకారెడ్డి రవి, సందీప్‌రెడ్డి, వంశీ, నరేష్, మోహన్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులు



**జహీరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** భారత మాజీ ఉప ప్రధాన మంత్రి స్వర్గీయబాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ దళిత బహుజనుల సంక్షేమం కొరకు బాబుజగ్జీవన్‌రామ్ అవిశ్రాంతగా చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవ్‌రెడ్డి, ఫాక్స్ చైర్మన్ మచ్చెందర్, నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండిమోహన్, పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు మర్తుజా, దీపక్ అప్పి, రాథోడ్ భీమ్‌రావు నాయక్,మోహన్, అశోక్‌రెడ్డి, విజయ రాథోడ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు

**-కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ పుష్పనగేష్**



**రామచంద్రావురం, జులై 6, ప్రభాతవార్త:** రామంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలోని పశు వైద్యశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత యాంటీ రాబిస్ టీకాలు వేసే కార్య క్రమాన్ని కార్పొరేటర్, జిహెచ్ ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్ప నగేష్ ప్రారంభించారు. కాలనీలోని పెంపుడు కుక్కలకు ఈ సందర్భంగా డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి తన సిబ్బంది సరిత, రహీం, చందు, వెంకట కృష్ణ, చంద్ర శేఖర్‌రెడ్డిలతో కలిసి కుక్కలకుటీకాలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరమని, రాబిస్ నుంచి ప్రమాదకర వ్యాధుల నివారణకు టీకా ప్రాముఖ్యతను వివరించారు. పెంపుడు కుక్కలకు యజమానులు విధిగా టీకాలు వేయిస్తూ ఉండాలని సూచించారు.

## పాండురంగ ఆలయంలో భక్తి శ్రద్ధలతో తొలిఏకాదశి

**న్యాల్‌కల్, జులై6, ప్రభాతవార్త:** ఆశాడ మాసంలో శుక్లపక్ష ఏకాదశి రోజునే తొలి ఏకాదశి లేదా శయన ఏకాదశిగాభక్తులు రుక్మాణి సమేత పాండురంగ స్వామినిదర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని రాంతీర్థం గ్రామంలో అతిపురాతనమైన ఆలయంలో (ప్రస్తుతం పునర్నించిన ఆలయంలో) రుక్మిణ సమేతంగా ఉన్న పాండురంగస్వామి ఆలయం ఆదివారం తొలి ఏకాదశిని పురష్కరించుకుని భక్తులతోఆలయం అలరారింది. ఉదయం ఆలయలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేకపూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులువేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఆలయానికిమాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, మాజీ ఎంపిటిసి ఫోరం మండల మాజీ అధ్యక్షులు శాంత్‌కుమార్ పాటిల్, వడ్డిమాజీసర్పంచ్ మరుతప్ప, హద్నూర్ ఆంజనేయ ఆలయ కమిటి అధ్యక్షులు డప్పూర్ సంగారెడ్డి, నాయకులు, భక్తులు సంగన్న, పాటిల్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. ఆశాడ ఏకాదశి, మంగళవారం జరుపుకునే ద్వాదశి పర్వదినాలను పురస్క రించుకుని గ్రామంనుంచి అత్తారింటి కివెళ్లిన గ్రామఆడ పడుచులు పండగలను పురస్కరించుకుని పుట్టింటికి చేరుకోవడం గ్రామంలో ఆనవాయితీగా వస్తోంది. గ్రామం నుంచి ఉపాధి నిమిత్తం వలస వెళ్లిన వారు, అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు తమ పిల్లా పాపలతో స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామం లో సందడి నెలకొంది. ఆదివారం రాత్రి ఆలయంలో భజన మండలి భక్తుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. -ఆశాడ ద్వాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని సోమవారం గ్రామంలో పల్లకి సేవను భజనలు చేస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించడం గ్రామంలో ఆచారంగా వస్తోంది. గ్రామంలోని రుక్మిణి సమేత పాండురంగ



రాంతీర్థంలో రుక్మిణి పాండురంగడిని దర్శించుకుంటున్న భక్తులు

స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అందంగా అలంకరించిన పల్లకిలో స్వామివారి ఆలయ ఆవరనలో ఉట్టి పగలకొట్టే యువకులకేరింతల మధ్యఘనంగా నిర్వహిస్తారు .ఆలయానికి చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ (పాయసంతో కూడిన భోజనం) నిర్వహిస్తామని ఉత్సవ కమిటి భాద్యులు పేర్కొన్నారు.

## మా గోడు ఆలకించండి మహాప్రభో...!

**హుస్నాబాద్ టౌన్, జూలై 6, ప్రభాతవార్త**

తన ఇంటికి ప్రహారీ గోడ నిర్మాణం చేసుకోనివ్వకుండా ఇద్దరు వ్యక్తులు ఆపుతున్నారని ఈ విషయంలో తనకు తగిన న్యాయం చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని పట్టణంలోని గణేష్‌నగర్‌కు చెందిన నన్నె శ్రీనివాస్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు . ఆదివారం రోజున కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు పత్రాన్ని ప్రభాతవార్తకు అందజేశారు . కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో శ్రీనివాస్ ఇంటి పక్కన ఉన్న వ్యక్తులు గోపి , సురేష్‌లు తన స్వంత స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుని ప్రహారీ గోడ నిర్మాణం చేసుకేనే సమయంలో ప్రహారీగోడవారి స్థలంలో నిర్మిస్తున్నామని అడ్డుపడుతున్నారని కానీ ఆ స్థలం సర్వే నం 610లో 290.11 చదరపు అడుగులు తన పాత ఇల్లు స్థలమే అన్నారు . ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పంపించారని విచారణకు వచ్చిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కూడా నిర్మాణం జరుగుతుంది నా సొంత స్థలమే అని చెప్పినా పక్కన వ్యక్తులు వినడం లేదని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ కూడా అసలు పట్టించుకోవడం లేదన్నారు . ఇదే విషయంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్ద మనుషుల మధ్యలో మాట్లాడుకుంటామని చెప్పి వారు ఎవరు చెప్పినా వినడం లేదని నిర్మాణంలో ఉన్న తమ ప్రహారీ గోడ పనులు ఆపాలని మున్సిపల్ కమిషనర్ చెప్తున్నారు తప్పితే సమస్యను పరిష్కరించడం లేదన్నారు . ఈ విషయంలో తనకు తగిన న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నట్లు శ్రీనివాస్ వివరించారు.

## రైతుల పంట కాలువలను నష్టపరిస్తే చర్యలు

### హత్నూర తహసిల్దార్ ఫర్హీన్ షేక్



**హత్నూర జులై 6,** ప్రభాతవార్త :ౖతులకు సంబంధించిన పంట కాలువలను నష్టం కలిగిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హత్నూర తహసిల్దార్ ఫర్హీన్ షేక్ అన్నారు. హత్నూర మండలం చింతలచెరువు గ్రామ పరిధిలోని రైతులు తమ పంట కాలువలను సమీపంలోని వెంచర్ యజమాన్యం పూడ్చివేసిందని, ఫిర్యాదు రావడంతో చింతల్చెరు గ్రామ పరిధిలోని మహీధర వెంచర్ ను సందర్శించినట్లు తాసిల్దార్ తెలిపారు. పంట కాలువను పూడ్చినట్లు గుర్తించామని, వెంచర్ కు సంబంధించిన అనుమతి దృవపత్రాలను కార్యాలయంలో సమర్పించాలని సూచించామని తహసిల్దార్ తెలిపారు. ధ్రువపత్రాలు పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మెదక్ లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి



: జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**సంగారెడ్డి బ్యూరో జులై 6, ప్రభాతవార్త :**

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో వారి జయంతి కార్యక్రమం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యేన్ రెడ్డి గారు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ రా,ష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ , మెదక్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు కల్కి నాగరాజు గారు రంజిత్ రెడ్డి , సుధాకర్ , విట్టల్ గారు, లోకేష్ , ఆంజనేయులు రమేష్ , శివ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పట్టా అందుకున్న ప్రవీణ్

**అల్లాదుర్గం, జులై 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బహిరన్‌దిబ్బ గ్రామానికి చెందిన నడిపోల్ల ప్రవీణ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం నుంచి పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. ఎలుక మెదడుపై మోరిన్ ప్రభావం-జీవనరాసాయన హిస్టోపథాలజికలన ఆధ్యయనం అనే అంశంపై ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్‌సి పురస్కారం ప్రకటించింది. ప్రవీణ్ తన పరిశోధనను బయోకెమికల్ హిస్టోపథాలజికల్ విధానాలను సమగ్రంగా ఉపయోగించి మనవ మెదడుపై జాతి స్థాయిలో పరిశోధనలకు పునాది వేసే విధంగా పనిచేశారు. పర్యావరణ మిత్రమైన ఔషదాల అభివృద్ధికి ఈ పరిశోధన వినూత్న దిశగా పరిగణించబడుతోంది. ప్రవీణ్ పిహెచ్‌డి పట్టా అందుకోవడంతో పట్ట కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా మోహర్రం వేడుకలు

**సిర్గాపూర్, జులై 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మొహరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ప్రతిష్టించుకున్న పీర్లను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. భక్తులు పీర్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వంగ్దాల్ గ్రామంలో డాల్ సాబ్, మమబూబ్ సుబాని పీర్లను ఊరేగించి పండగను పసందుగా జరుపుకున్నారు.

## నిబంధలు పాటిద్దాం-సురక్షింగా ఇళ్లకు చేరుకుందాం

**సిర్గాపూర్, జులై 6,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను రోడ్డుపై తోలితే ప్రతి ఒక్కరు క్షేమంగా తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని సిర్గాపూర్ పోలీసు ఠాణా స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. వాహనాలను తోలుతున్న తరుణంలో జాగ్రత్తలు పాటించడం అత్యవసరమని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా, రీల్ తీస్తూ వాహనాలు తోలినే ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయని, తాము రోడ్డు ప్రమాదాలకు గురయితే తమపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల పరిస్థితి దయనీయంగా మరుతందన్న నిజాన్ని ప్రతి వాహన చోదకుడు గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. చిన్నపాటి నిర్లక్ష్యంలో నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదాలు ఉంటాయని, అందుకు నిదానమే ప్రదానంగా నిబంధనలు పాటిస్తూ వాహనాలను తోలాలని వెంకట్‌రెడ్డి సూచించారు.

## వెంకట కిష్టాపూర్‌లో ఘనంగాబ్రహ్మోత్సవాలు

**చౌటకూరు, జులై 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకట కిష్టాపూర్ (దేవుని అంగడిపేట)లో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 5న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఈ నెల 10వ తారీఖు వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రుక్మిణ సమేత పాండురంగ స్వామికి అభిషేకము, అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నిజపాద స్పర్శ దర్శనం, మహాన్యాస పూర్వ ఏకాదశ రుద్రాభిసేకం, విశేష అలంకరణ, రాజోపచార పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. సాయంత్రం పల్లకి సేవను నిర్వహించారు. మండల కేంద్రమైన చౌటకూరులో కొలువున్న శ్రీ విఠలేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో భజనలు, హరినామ స్మరణ, సంకీర్తనలు చేశారు.